క్లుప్తంగా

రంజాన్‌కు ఇబ్బందులు లేకుండా చూస్తాం


ఈద్గాను పరిశీలిస్తున్న చైర్మన్, కమిషనర్

రాయికల్: రంజాన్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని ఈద్గా, మసీదులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట కమిషనర్ సంతోష్‌కుమార్, ఏఈ ప్రసాద్, మేనేజర్ వెంకట్, మైనార్టీ నాయకులు మున్ను, సోహెల్, మొబిన్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం


విరాళం అందిస్తున్న బీజేపీ నాయకులు

మల్లాపూర్: మండలంలోని చిట్టాపూర్‌లో గల శ్రీశివభక్త మార్కండేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం బీజేపీ రాష్ట్ర నాయకుడు సురభి నవీన్‌కుమార్ గురువారం పద్మశాలీ సంఘం సభ్యులకు రూ.10వేలు విరాళంగా అందించారు. బీజేపీ ఐటీసెల్ కోర్ కమిటీ సభ్యులు దండుగుల అంజిరాజ్, బీజేవైఎం నాయకులు సీమల ప్రశాంత్, అరెళ్ల బుజ్జిగౌడ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం


చెక్కు అందజేస్తున్న వెంకట్రావు

కోరుట్లరూరల్: సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు అన్నారు. ఈ మేరకు మండంలోని సంగెం గ్రామంలో మంజూరైన రూ.57వేల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును లబ్ధిదారు మునిగంటి నర్సుకు గురువారం అందజేశారు. సర్పంచ్ చెప్యాల నర్సయ్య, ఉపసర్పంచ్ శనిగరపు సాగరిక–శంకర్, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు సుధవేణి భూమయ్య, వార్డు సభ్యుడు గోపిడి లక్ష్మారెడ్డి, సింగిల్‌విండో డైరక్టర్లు జక్కని గణేశ్, కొమ్ముల మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు మారు భూమారెడ్డి, లక్ష్మీరాజం పాల్గొన్నారు.

రైతులకు సన్మానం


రైతులను సన్మానిస్తున్న నాయకులు

ధర్మపురి: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని యువ రైతులను సన్మానించారు. మండలంలోని నాగారం గ్రామంలో గురువారం సీనియర్ నాయకులు గడ్డం భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలతో యువ రైతులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ రూపు సత్తమ్మ, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ కూరగాయల సంతోష్, జాతీయ ఉత్తమ రైతు గడ్డం సత్యనారాయణరెడ్డి, విశ్రాంత వీఆర్‌వో గడ్డం బోజిరెడ్డి, నాయకులు కొమిరెల్లారెడ్డి ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం


పనులు పరిశీలిస్తున్న జెడ్పీటీసీ, పీఆర్ ఏఈ

మల్లాపూర్: ప్రజా సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని, కోట్లాది అభివృద్ధి పనులతో గ్రామాల్లో గొప్ప మార్పునకు నాంది పలికిందని జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను పీఆర్ ఏఈ అన్వర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. రైతుబంధు కమిటీ మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, ఎంపీటీసీ ఆకుతోట రాజేశ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బండి లింగస్వామి, నాయకులు క్యాతం జీవన్‌రెడ్డి, ముద్దం శరత్‌గౌడ్, చిట్యాల లక్ష్మణ్, క్యాతం సురేశ్‌రెడ్డి, బొక్కల నాగరాజు, డబ్బ రమేశ్‌రెడ్డి, ఎండీ.మహబూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

కంటివెలుగు సిబ్బందికి సన్మానం

రాయికల్: మండలంలోని అయోధ్యలో కంటి వెలుగు గురువారం ముగియడంతో సర్పంచ్ ఎద్మల జీవన్‌రెడ్డి సిబ్బందిని సన్మానించారు. ఉపసర్పంచ్ రవీందర్‌రెడ్డి, కార్యదర్శి నవ్య, మెడికల్ ఆఫీసర్ నరేంద్ర, కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఆప్తోమెట్రిస్ట్ సునీత పాల్గొన్నారు.

మూడు యూనిట్లు.. 71 దరఖాస్తులు

- మైనార్టీ సబ్సిడీ రుణాల కోసం ఎదురుచూపులు
- అర్జీలు స్వీకరించి రెండునెలలు అయినా ఎంపికలో జాప్యం
- పైరవీలు జరుగుతాయేమోనన్న ఆందోళనలో దరఖాస్తుదారులు


కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయం

కథలాపూర్: స్వయం ఉపాధి కల్పనలో భాగంగా మైనార్టీ యువతకు సబ్సిడీ రుణాల ద్వారా అండగా నిలుద్దామనే ప్రభుత్వ లక్ష్యం సకాలంలో నెరవేరడం లేదు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను సబ్సిడీ యూనిట్లకు గతేడాది డిసెంబర్ 19 నుంచి జనవరి 9 వరకు అధికారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. ఎంపిక ఎప్పుడు చేస్తారోనని మండలంలోని దరఖాస్తుదారులు ఎదురుచూస్తున్నారు.

దరఖాస్తులు స్వీకరించి రెండునెలలు..

మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 2022–23కు గాను మండలానికి మూడు యూనిట్లు కేటాయించారు. కేటగిరి–1లో 80శాతం సబ్సిడీతో రూ.లక్ష విలువ గల యూనిట్లు 2, కేటగిరి–2లో 70శాతం సబ్సిడీతో రూ.2లక్షల విలువ గల ఒక యూనిట్ కేటాయించారు. మూడు యూనిట్లకు గాను మండలంలో 71 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. మండల పరిషత్ అధికారులు దరఖాస్తులను పరిశీలించి యూనిట్ల మేరకు అర్హుల జాబితాను జిల్లా మైనార్టీ కార్యాలయానికి పంపించాల్సి ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణ పూర్తయి రెండు నెలలు గడుస్తున్నప్పటికీ అర్హుల ఎంపిక పూర్తికాకపోవడంతో ఏం జరుగుతుందోనని దరఖాస్తుదారుల్లో ఉత్కంఠ నెలకొంది. పైరవీలకు అవకాశం ఇస్తే తమకు దక్కుతుందో లేదోనని యువతలో సందేహాలు నెలకొన్నాయి. అధికారులు దృష్టిసారించి అర్హుల ఎంపికకు జిల్లాలోని మిగతా మండలాల మాదిరిగా డ్రా పద్ధతి అవలంబించాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

నెలాఖరులోపు ఎంపిక పూర్తిచేస్తాం



మైనార్టీ కార్పొరేషన్‌లో సబ్సిడీ రుణాలకు అర్హుల ఎంపిక మండల పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేశాం. కొన్ని మండలాల్లో అర్హులను ఎంపిక చేసి జాబితా పంపించారు. అన్ని మండలాల్లో ఈనెలాఖరు వరకు అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తవుతుంది. ఆ దిశగా చర్యలు తీసుకుంటాం.
– సాయిబాబా, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి, జగిత్యాల

పైరవీలకు చాన్స్ ఇవ్వొద్దు



మైనార్టీ కార్పొరేషన్‌లో స్వయం ఉపాధి యూనిట్ కోసం దరఖాస్తు చేసుకున్న. దరఖాస్తు సమర్పించి 70 రోజులు అవుతోంది. జిల్లాలోని మిగతా మండలాల్లో అర్హుల ఎంపిక పూర్తయింది. కథలాపూర్ మండలంలో ఇప్పటికీ ఎంపిక ప్రక్రియ ప్రారంభించకపోవడం దారుణం. రోజురోజుకూ జాప్యం జరుగుతుంటే అనుమానాలకు తావిస్తోంది. పైరవీలకు చాన్స్ ఇవ్వకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలి.
– ఎం.డీ రేహన్, దరఖాస్తుదారుడు, సిరికొండ

డ్రా పద్ధతిలో ఎంపిక చేయాలి



మైనార్టీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం నోటిఫికేషన్ ఇచ్చినట్లుగానే ఎంపిక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి. దరఖాస్తుదారుల్లో నిరుపేద నిరుద్యోగులు అయినవారిని అర్హులుగా గుర్తించాలి. లేకపోతే మిగతా మండలాల మాదిరిగా డ్రా పద్ధతిలో ఎంపిక చేస్తే బాగుంటుంది. అవకతవలకు ఆస్కారం లేకుండా అర్హులకు సబ్సిడీ రుణాలు అందించాలి.
– ఎం.డీ ఎక్బాల్, బీజేపీ మైనార్టీ నాయకులు

ప్రభుత్వ పథకాలు మీదాక వచ్చాయా?

- పల్లెనిద్రలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్


గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

సారంగాపూర్: 'ప్రభుత్వ పథకాలు మీదాక వచ్చాయా, ప్రభుత్వం నుంచి మీరు ఇంకా ఏమి ఆశిస్తున్నారు' అంటూ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మీరు–నేను కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి 9.30 గంటలకు గ్రామంలో పర్యటించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమాతో పాటు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు అమలు చేస్తోందన్నారు. గ్రామంలో పర్యటించి పల్లెనిద్రలో భాగంగా రాత్రి తుంగూర్ గ్రామంలో బస చేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు మాజీ జెడ్పీటీసీ ముక్క శంకర్, శీలం రమేశ్, పిప్పల గంగరాజం, రమేశ్ పాల్గొన్నారు.

స్పాట్ వాల్యుయేషన్‌కేంద్రం ఏర్పాటుతో మేలు

జగిత్యాల: జిల్లా కేంద్రంలో స్పాట్ వాల్యుయేషన్ కేంద్రం మంజూరు కావడంతో ఉపాధ్యాయులకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం కేంద్రం మంజూరుపై పీఆర్టీయూ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి, కార్యదర్శి బోయినిపల్లి ఆనందరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఏవీఎన్.రాజు, వూటూరు మహేశ్, శ్రీనివాస్‌రెడ్డి, వివిధ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలి..

జిల్లా కేంద్రంలోని దొమ్మర కుల సంఘం అభివృద్ధికి నిధులు కేటాయించాలని సంఘం నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. సంఘ భవనం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. అలాగే శ్రీరామనవమి సందర్భంగా పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు సీతారామ కల్యాణం మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రిక అందించారు.

ఎల్‌వోసీ అందజేత

రాయికల్: మండలంలోని ధర్మాజీపేటకు చెందిన మధు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ గురువారం చికిత్స కోసం రూ.1.25 లక్షల విలువ గల ఎల్‌వోసీని మధు కుటుంబ సభ్యులకు అందజేశారు. మండల యూత్ అధ్యక్షుడు పాలకుర్తి వెంకటేశ్‌గౌడ్, నాయకులు శేఖర్, సంజీవ్, నిమ్మల రాజేందర్ పాల్గొన్నారు.

జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కొడిమ్యాల: సమస్యల పరిష్కారం కోసం 23 నుంచి 29 వరకు నిర్వహించే జనచైతన్య యాత్రను విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్ కోరారు. ఈ మేరకు గురువారం కొడిమ్యాలలో జనచైతన్య యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సీపీఐఎం మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేశ్, నాయకులు నవీన, రాజయ్య, లచ్చయ్య, ఎల్లయ్య, దేవయ్య, గంగన్న, నర్సవ్వ పాల్గొన్నారు.

కార్మిక సమస్యల కోసం జిల్లాకు బస్సుయాత్ర

ధర్మపురి: పారిశుధ్య కార్మికుల సమస్యల కోసం 25న జిల్లాకు బస్సుయాత్ర ఏర్పాటు చేశామని కార్మికుల సంఘం జిల్లా నాయకుడు ముదుగం రాజలింగు తెలిపారు. ఈ మేరకు ధర్మపురి పట్టణంలో ఆయన గురువారం కార్మికులతో బస్సుయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25న చేపట్టనున్న బస్సుయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్మికుల సంఘం అధ్యక్షుడు బదుగు లచ్చయ్య, కార్యదర్శి ముప్పట్ల లక్ష్మి, గౌరవ అధ్యక్షుడు రాములు, సభ్యులు గంగమ్మ, సత్తయ్య, దేవయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ త్రైత సిద్ధాంత క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల: ఉగాది సందర్భంగా త్రైత సిద్ధాంత క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. రాకేశ్, అంజనేయులు, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

✦ నేడు మున్సిపల్ కార్యాలయంలో వేలం

ధర్మపురి: ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో 2023–2024కు గాను శుక్రవారం రోజువారీ మార్కెట్, శనివారం సంత, పశువుల సంత, వాహన పార్కింగ్‌కు మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ అధ్యక్షతన వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమేశ్ తెలిపారు.

✦ ఘనంగా వీరభద్రస్వామి జాతర

మల్లాపూర్: మండలంలోని సాతారంలో శ్రీవీరభద్ర స్వామి జాతర మహోత్సవాలను గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బొడ్డు రాజేశ్, సర్పంచ్ బొడ్డు సుమలత, ఎంపీటీసీ గున్నాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ మెడకొక్కుల శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

✦ క్షయ వ్యాధి నివారణకు కృషి చేయాలి

మల్లాపూర్: క్షయవ్యాధి నివాణకు ప్రజలందరూ కృషి చేయాలని డివిజన్ టీబీ సూపర్‌వైజర్ ఆంజనేయులు కోరారు. ఈ మేరకు గురువారం ఆయన మండలంలోని రాఘవపేట జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో క్షయవాధి(టీబీ)పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం టీబీపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.

✦ కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

పెగడపల్లి: కంటివెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ రాజేందర్‌రావు కోరారు. ఈ మేరకు మండలంలోని రాజరాంపల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సర్పంచ్ సత్తమ్మ, ఏఎంసీ చైర్మన్ నిర్మల, ఎంపీటీసీ రవి, నంచర్ల విండో చైర్మన్ వేణుగోపాల్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ రాజశేఖర్‌గౌడ్, క్యాంపు డాక్టర్ ఫర్హానా, సీహెచ్‌వో మహేందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ తార, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

✦ కంటి వెలుగు శిబిరం ప్రారంభం

ఇబ్రహీంపట్నం: మండలంలోని డబ్బా గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కంటి వెలుగు వైద్య శిబిరాన్ని జెడ్పీటీసీ భారతి ప్రారంభించారు. ఎంపీడీవో ప్రభు, ఎంపీవో కృపాకర్, సర్పంచ్ లింగంపెల్లి గంగాధర్, మాజీ సర్పంచ్ నర్సయ్య, నాయకులు రమేశ్, కార్యదర్శి రాణి పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కవచంగా షీ టీమ్స్


అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సారంగాపూర్: మహిళలు, యువతులు, బాలికలకు రక్షణగా షీ టీమ్స్ పని చేస్తాయని షీ టీమ్స్ ఏఎస్సై వలీబేగ్ అన్నారు. ఈ మేరకు గురువారం సారంగాపూర్ కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయంలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రియదర్శిని, మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు


పూజల్లో పాల్గొన్న భక్తులు

కోరుట్లరూరల్: మండలంలోని వెంకటాపూర్‌లో శ్రీసీతారాముల ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు గురువారం అగ్నిప్రతిష్ఠ, నిత్యహోమం, ద్వాదశ కలశ స్నపనం, హారతి నిర్వహించారు. ఎంపీపీ తోట నారాయణ, సర్పంచ్ తోట శారద–లింగారెడ్డి, వేంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్ పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామి రథోత్సవం

గొల్లపల్లి: మండలంలోని శ్రీరామలింగేశ్వరస్వామి రథోత్సవం గురువారం కనుల పండువగా సాగింది. 19 నుంచి జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందులో ముఖ్యమైన రథోత్సవం గురువారం సాయంత్ర 4 గంటలకు నిర్వహించారు. సర్పంచ్ కందుకూరి పద్మావతి, రవీందర్, ఉపసర్పంచ్ ఏశయ్య, ఆలయ కమిటీ చైర్మన్ దాసరి తిరుపతి, ఎంపీటీసీ మహబూబ్, ఆలయ వైస్ చైర్మన్ కొమురయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలు పంపిణీ

ధర్మపురి: మండలంలోని దొంతాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం సర్పంచ్ కొండపెల్లి రాంచందర్‌రావ్ చేతుల మీదుగా విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, భట్టారి రాజేశం, ఉపాధ్యాయ బృందం గజెల్లి సునీత, బండారి సతీశ్, చుంచుకాల సింధూజ పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్


మాట్లాడుతున్న ఎస్సై చిరంజీవి

మల్యాల: మండలంలోని ముత్యంపేటలోని దిగువ కొండగట్టు నుంచి గుట్టపైకి భక్తులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్లకు గురువారం మల్యాల ఎస్సై చిరంజీవి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఘాట్‌రోడ్డు వెంట వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆటోలు ఫిట్‌నెస్ చేయించుకోవాలని, తగిన కండిషన్‌లో ఉండేలా చూసుకోవాలన్నారు. లైసెన్స్‌లు తప్పనిసరిగా ఉండాలన్నారు.

ఛత్రపతి యువజన సంఘం అధ్యక్షుడిగా గంగాధర్‌గౌడ్

రాయికల్: మండలంలోని వీరాపూర్ గ్రామంలోని ఛత్రపతి యువజన సంఘం అధ్యక్షుడిగా సుందరగిరి గంగాధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా నీలి మహేందర్, ప్రధాన కార్యదర్శిగా జగన్‌గౌడ్, కార్యదర్శిగా సోమ వెంకటేశ్ గురువారం ఎన్నికయ్యారు.

అటెన్షన్ ప్లీజ్



నిరుపయోగంగా బస్టాండ్

కోరుట్లరూరల్: మున్సిపల్ పరిధిలోని యెఖీన్‌పూర్ గ్రామంలో వేములవాడ రోడ్డులో ఉన్న బస్టాండ్ నిరుపయోగంగా మారింది. చెత్త పేరుకుపోయి ప్రయాణికులు కూర్చోలేని పరిస్థితి నెలకొంది. వేసవి కాలం ప్రయాణికులు బస్సుల కోసం ఎండలోనే నిలబడాల్సి వస్తోంది. అధికారులు చొరవ తీసుకొని బస్టాండ్‌ను శుభ్రపరిచి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

సంప్రదించాల్సిన అధికారి పేరు : లక్ష్మీప్రసూన, ఆర్టీసీ డిపో మేనేజర్, కోరుట్ల
ఫోన్ నంబర్: 99592 25928

వైద్యశిబిరానికి విశేష స్పందన


మందులు అందిస్తున్న ట్రస్ట్ చైర్‌పర్సన్ స్నేహలత

బుగ్గారం: మండలంలోని యశ్వంతరావుపేట గ్రామంలో ఎల్‌ఎం కొప్పుల ట్రస్ట్, ఆశ్రయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ట్రస్ట్ చైర్‌పర్సన్ స్నేహలత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వివిధ విభాగాలకు చెందిన పలువురు వైద్యులు రోగులకు అవసరమైన పరీక్షలు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీటీసీ బాదినేని రాజేందర్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఎల్‌ఎం కొప్పుల ట్రస్ట్ విశేషమైన సేవలు అందిస్తోందని కొనియాడారు. ఇంత భారీ స్థాయిలో వైద్యశిబిరం నిర్వహించడానికి కృషి చేసిన ట్రస్ట్ చైర్‌పర్సన్ స్నేహలత, మంత్రి ఈశ్వర్‌కు స్థానిక ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎంపీపీ రాజమణి, వైస్ ఎంపీపీ సుచేందర్, సర్పంచ్‌లు కోల రాజు, వెల్కటూరి మమత, దోరగండ్ల జగన్, ఉప సర్పంచ్ నలిగంటి నరేశ్, నాయకులు అబ్దుల్ రహమాన్, తాండ్ర సత్యనారాయణరావు, గాలిపెల్లి మహేశ్ పాల్గొన్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషిచేయాలి


జగిత్యాల: నివాళి అర్పిస్తున్న నాయకులు


కోరుట్ల: నివాళి అర్పిస్తున్న నాయకులు

జగిత్యాల: భగత్‌సింగ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని ఏఐఎస్‌ఎఫ్ నాయకులు మణికంఠరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని ఏఐఎస్‌ఎఫ్ కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో అక్రమాలిక్, సంజయ్, వంశీ, ముఖ్రం, కిరణ్ పాల్గొన్నారు.

కోరుట్లలో..

కోరుట్ల: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ మాజీ నాయకుడు సుతారి రాములు, అఖిల భారత విద్యార్థి యువజన సమాఖ్య జిల్లా నేతలు అందె వంశీకృష్ణ, ఎండీ సమీర్, సాంబారి మహేశ్, బండ్ల గంగాధర్, సీపీఐ నేతలు ఎన్నం రాధ, శికారి గంగాధర్, సుశీల, గంగాధర్, చాంద్‌బాయి పాల్గొన్నారు.

యువజన సంఘాల ఆధ్వర్యంలో..

కథలాపూర్: మండలంలోని సిరికొండలో యువజన సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ జయంతి గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. యువజన సంఘాల ప్రతినిధులు నాంపెల్లి శ్రీధర్, గాంధారి శ్రీనివాస్, బద్రి సత్యం, రాజశేఖర్, నీలి శ్రీనివాస్, శ్రీధర్, గట్ల మహేశ్, రాందాస్, రవికుమార్, విశ్వనాథం పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే పోషక విలువలు


జగిత్యాల: మానవహారంగా ఏర్పడిన చిన్నారులు


కోరుట్ల: బహుమతి అందిస్తున్న అంగన్‌వాడీలు

జగిత్యాల: చిరుధాన్యాలతోనే పోషక విలువలు లభిస్తాయని జగిత్యాల సీడీపీవో వీరలక్ష్మి అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని పురాణిపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు.

కోరుట్ల: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హేమలత, ప్రేమలత పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: సంగంపల్లి అంగన్‌వాడీ ఆధ్వర్యంలో సంగంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పోషక పక్వాడాపై అవగాహన కల్పించారు.

వెల్గటూర్: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ–2 కేంద్రంలో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు.

మల్యాల: మండలంలోని తాటిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఐసీడీఎస్ సూపర్ వైజర్ పవిత్ర ఆధ్వర్యంలో సీడీపీవో నర్సింగరాణి పోషకాహారంపై అవగాహన కల్పించారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని డబ్బా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిరుధాన్యాల గురించి అవగాహన కల్పించారు.

రాయికల్: మండలంలోని రామాజీపేట, ఇటిక్యాల, రాయికల్ పట్టణంలో పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థులకు చిరు ధాన్యాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

రేపు మండల సమావేశం

మల్లాపూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీపీ కాటిపెల్లి సరోజన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజశ్రీనివాస్ తెలిపారు.

కాంటూరు కందకాల పరిశీలన

ఇబ్రహీంపట్నం: మండలంలోని అమ్మక్కపేట శివారులో డబ్బా గుట్ట వద్ద ఉపాధి కూలీలు తవ్వుతున్న కాంటూరు కందకాల పనులను ఎంపీడీవో ప్రభు పరిశీలించారు. అమ్మక్కపేట, వర్షకొండలలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించి చెట్లకు ట్రీగార్డులను సరిచేయాలని ఆదేశించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జగిత్యాల జిల్లా:
9951602934, 9000308905
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
జగిత్యాల : రాజమల్లేశ్ - 9392460005
ధర్మపురి : వెంకటేష్ - 8008019205
కోరుట్ల : సురేశ్ - 7997958210
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899